# దగాకోరు పెద్దలు

— బి.వి. పట్నాయక్



ఎప్పటిలాగే సూర్యుడు తూర్పున ఉదయిస్తున్నాడు. ఎరుపు కిరణాలు భూమి మీద పడ్డాయి. సోమరులైన మనుషులను నిద్దుర నుండి లేపుతున్నాయి కాకులు.

అప్పుడే జోగయ్య నిదురనుండి లేచాడు. తనకు ఎదురుగా పడుకున్న భార్య ముఖము చూశాడు, ఏదో అదృష్టం వరిస్తుందేమో అని. కుక్కిమంచం నుండి నాలుగు అడుగులు ముందుకు వేశాడు దేవుడు పటము వుండే గోడ దగ్గరకు. "దేవా! దయతో కాపాడి నన్ను నా కుటుంబాన్ని రక్షించు. ఈ రోజు ఇంట్లో పస్తులు లేకుండా చూడు. నిన్ను పదే పదే కోరుతున్నదల్లా ఈ ముష్టి బ్రతుకునుండి వేగంగా విముక్తి చెయ్యి. నా కోరికలను విని నీవు దయతో సహాయం చేస్తావని అనుకొంటున్నాను" అని ప్రార్థన ఆపుజేసాడు.

"ఓసే! ఆదెమ్మా, తెల్లారి పోయింది. నిద్దుర నుండి లే. నేను పన్లోనికి వెళ్తున్నాను. పిల్లలకి నీలుపోసి తల దువ్వి స్కూలుకు పంపించు. అన్నట్టు మర్చిపోయాను నిన్నటి గింజలు వున్నాయి గదా! అవి వేగంగా వండి పిల్లలకు పెట్టు. అసలే ఇది ఎండాలం. కడుపులో ఏమీ లేకపోతే ఝామాయించి చచ్చిపోగలరు" అంటూ గోడకు వేలాడుతున్న సంచిని చేతిలోనికి తీసుకున్నాడు. ఒక చేత్తో వెదురు కర్ర పట్టుకొన్నాడు జోగయ్య.

ఇంటినుండి జోగయ్య అడుగులు రోడ్డు మీదకు పోయాయి. ఆ రోడ్డునుండి వీధులుండే వైపు నడిచాడు. ఇంత తెల్లవారే ముష్టికి వెళ్తే నలుగురూ తిడతారు అని మనసులో అనుకుంటూ వీధి చివర ఖానా దగ్గర బద్దకం తీర్చుకుని కూర్చున్నాడు. సెకండ్లు, నిముషాలు, గంటలు కూడ గడుస్తున్నాయి.

సైరనూదింది. సరిగ్గా ఎనిమిది గంటలైంది. జోగయ్య ముష్టికి మంచి ఘడియలు వచ్చాయి అనుకుంటూ ఇల్లు ఇల్లు తిరుగుతున్నాడు. అక్కడక్కడ బియ్యం గింజలు, అక్కడక్కడ డబ్బులు పడుతున్నాయి.

"దుడ్డుముక్కలా శరీరం వుంది. కష్టపడి కూలినాలి చేసుకొని పొట్ట పోషించుకోవచ్చుగా" అని ఒకరంటే —

"కూలినాలి చేస్తే శరీరం కందిపోదు" ఎగతాళిగా ఇంకొకరంటున్నారు.

ఆ మాటలు జోగయ్య మనసును ఎప్పుడో గాయపరిచాయి. వాటిని లెక్కచెయ్యకుండా తన పనిని సాగించుకుంటున్నాడు. అది వేసవి కాబట్టి పదకొండు గంటలకే ఎండ విపరీతంగా వుంది. ఎండను చూసి భయపడి తన పనిని ఆపుజేసాడు.

ఇంటికి వెళ్లేముందు తన సంచిలో వున్న బియ్యాన్ని చూసి మురిసిపోయాడు. దేవుడు తన మొరను ఉదయాన్నే ఆలకించి ఈ రూపాన సహాయం చేసాడు. 'దేవుడు కరుణామయుడు' అంటూ మనసులో మ్రొక్కుకొన్నాడు జోగయ్య.

వేగంగా ఇంటికి చేరుకొన్నాడు జోగయ్య. "ఓసే! ఆదెమ్మా, చూడు ఈ రోజు దేవుడు కరుణించాడు" అంటూ సంచిలో వున్న బియ్యాన్ని చూపించాడు. "మావా, మన మీద దేవుడికి గురి వుంది" అంది ఆదెమ్మ. "అది నిజమే గాని ఈ బియ్యం మూడు రోజులు వరకు వస్తాయి. ఈ మూడు రోజులు నేను కూలికి వెళ్తాను" అంటూ బియ్యంలో డబ్బులు ఏరడం ప్రారంభించాడు జోగయ్య.

"మావా, ఈ రోజు డబ్బులు ఎంత వచ్చాయి?" అని ప్రశ్న వేసింది ఆదెమ్మ. "డబ్బులా! లెక్కపెడుతున్నానే. వుండు చెప్తాను" అంటూ లెక్కపెట్టడం ప్రారంభించాడు. "సరిగ్గా మూడు రూపాయలు ఈ రోజు వచ్చాయి" అన్నాడు జోగయ్య.

"మావ! నువ్వు ఇంతవరకు దాసిన డబ్బు ఇదిగో" అని డబ్బు సంచి అందించింది ఆదెమ్మ.

"ఈ మూడు రూపాయలతో నూరు రూపాయలైంది. ఈ నూరు రూపాయలతో చిన్న చిల్లరకొట్టు పెట్టవచ్చు. ఆ చిల్లర కొట్టులో నువ్వు కూర్చుని అమ్ముతుంటే నేను రోజుకూలి పనికి వెళ్లడం జరుగుతుంది. అప్పుడు మన ఇద్దరి ఆదాయాలతో సంసారాన్ని సాగించవచ్చు. ముష్టిబ్రతుక్కి స్వస్తి చెప్పి పది మందిలో గౌరవంగా బ్రతకవచ్చు" ఆనందంతో అన్నాడు జోగయ్య.

''అది నిజమే మావా, మన బతుకు అందరికి హేళనగా వుంది. ఈ ముష్టి బతుకులకు దూరంగా వుంటే అందరూ మనల్ని విలువుండే మనుషుల్లా చూస్తారు. మన పిల్లల్ని కొద్దిగా చదివించి వాళ్ల జీవితాలకు మంచిబాట వేద్దాం. వాళ్లైనా ఈ మనుషుల్లో తల ఎత్తుకుని తిరిగేటట్టు చెయ్యాలి. వాళ్ల జీవితాలు మనలా ముష్టి జీవితాలు కారాదు. ఈ ముష్టి జీవితాలు...'' అని ఆవేశంతో అంది ఆదెమ్మ.

''పిల్లల జీవితాలు ముష్టిజీవితాలు కారాదు అని నాకూ వుంది మనసులోన. ఆ దేవుడు కరుణించి మనకు తోడైతే పిల్లల జీవితాలకు బంగారు బాట వేస్తాను'' అని రెండు చేతులతో దేవుడ్ని మ్రొక్కాడు జోగయ్య.

* * *

ఈ ముష్టి బ్రతుకు జోగియ్య స్వంతంగా ఈనాడు కల్పించుకోలేదు. తాతలు తండ్రులు వృత్తిగా స్వీకరించారు. తన తండ్రి ఏ ఆస్తి మిగల్చకపోయినా వారసత్వపు హక్కుగా ఈ వృత్తిని మిగిల్చాడు. ముష్టి ఎత్తుకొని బ్రతుకుతే ఈ సమాజంలో తన విలువ తగ్గిపోతుంది అని తెలుసు. కాని ఏం చెయ్యగలడు ? జానెడు పొట్టకోసం ఈ ముష్టి బ్రతుకు.

జానెడు పొట్టకోసం ముష్టి బ్రతుకే ఎందుకుసాగించాలి? కూలిచేసుకొని బ్రతకవచ్చుగా అని కొందరు ప్రశ్నించవచ్చు. కూలిచేసుకొని బ్రతుకుదామంటే తన భార్య తోడు వుంది. కూలి రోజంతా చేస్తే తన ఒక్కడి కడుపే నిండుతుంది. తన భార్య, పిల్లల కడుపుల నింపాలంటే ఈ ముష్టి బ్రతుకు ఒక్కటే మార్గమైంది జోగయ్యకు !

తన కడుపే నిండకుండా వుంటే పెళ్లి ఎందుకు చేసుకొన్నాడు ? అని చాలమంది ప్రశ్న వేస్తారని తెలుసు. కాని ఏం చెయ్యగలడు. ఈ

# దగాకోరు పెద్దలు

మానవ జన్మలో ఏ సుఖం ఇంతవరకు అనుభవించలేదు. పెళ్లైతే చచ్చాక స్వర్గంలో ప్రవేశానికి అర్హత వుంటుంది అని నమ్మకం జోగయ్యకు. అక్కడైనా తనకి సుఖం శాంతి తోడు వుంటాయని. అంతేకాని వేరే అభిప్రాయం కాదు. అలా అని సంసారం సాగించకుండా వున్నాడా అంటే, పిల్లలున్నారు.

ఏ తండ్రి అయిన కోరేది కొడుకులు తన కంటే పెద్ద స్థాయిలో వుండాలని. అలాగే జోగయ్యకూడ ఒక తండ్రి కాబట్టి తమా కోరేది పిల్లలు తనకంటే పెద్ద స్థాయిలో వుండాలని.

పిల్లలకి బడిలో చదువుకోడానికి పంపించి వాళ్లకి అక్షరమ్ముక్కలు అబ్బి ఏదో వుద్యోగము వచ్చేటట్టు చేయాలని జోగయ్య అభిలాష. కాని పిల్లలు పలక బలపము పట్టుకొని బడిలోనికి వెళ్తే గొప్పోళ్ల పిల్లలు తన పిల్లల్ని చూసి అసహ్యించుకొంటూరు. ఒక్కొక్కసారి ''ఈల్లు ముష్టోల్లు పిల్లలురా ! వాళ్ల బట్టలు చూడు సింకి బట్టలు, బుర్ర చూడు తాడికాయలా వుంది. జుత్తు చూడు రాగి జుత్తులావుంది. బుర్రకు మానె రాయరుగా మరి ఎలావుంటుంది'' అని కొందరంటే –

''ముష్టోల్లు పిల్లలకి చదువట. ఈడి పక్కన కూర్చుంటే జబ్బులు అంటుకుంటాయి. ఈడికేసి ఎళ్లకండి'' అని కొందరు గొప్పోళ్ల పిల్లలంటూరు.

ఈ గొప్పోళ్ల మాటలు తనపిల్లల గుండెల్లో సూదిరాయిలా గుచ్చుకున్నాయి. ఆ గొప్పోళ్ల పిల్లలనే మాటలు విని తన పిల్లలు ఒక్కొక్కసారి ''అయ్యా ! మనం ముష్టోళ్లమా ? మన దగ్గరకు వచ్చినవాళ్లకి జబ్బులు అంటుకుంటాయా ?'' అని అమాయకంగా ప్రశ్నలు వేస్తుంటూరు.

పిల్లలు వేసే ప్రశ్నలకు సమాధానం చెప్పక మనసులో కుమిలి కుమిలి ఏడుస్తుంటాడు. ''ఈ సమాజంలో గొప్పోళ్లు బ్రతకడానికే హక్కు వుంది. నాలాటి ముష్టోల్లు బ్రతకడానికి ఈ గొప్పోళ్ల సమాజం వొప్పుకోదు. ఆ దేముడు నాలాటి ముష్టోల్ల శరీరాలలో ప్రాణాలు వుంచుతాడు. ఆ దేముడుకు తెలియదా ? ఈ సమాజం ఒక్క గొప్పోళ్లకే పరిమితం ముష్టోల్లకి చోటు లేదు అని. తెలుసు ఆ దేముడికి ఈ సమాజం గొప్పోళ్లదని. కాని ఈ గొప్పోళ్ల సమాజంలో తనలాంటి ముష్టివాళ్లని పుట్టించి పడే కష్టాలు చూస్తూ ఆనందించాలని కోరిక కాబోలు దేముడుకు'' అని మనసులో ఆవేశంతో అనుకొనేవాడు. జోగయ్య మనసు ఎప్పుడో రాయిగా మారిపోయింది. ఒక్కొక్కసారి రాయి కరుగుతుంటుంది. అప్పుడే ఇలాంటి ఆవేశపు మాటలు వస్తుంటాయి.

* * *

తను, తన భార్య కలసి ప్లాను వేశారు ఇంటిముందు కొట్టు పెట్టడానికి. కొట్టులో సామాన్లు చుట్టలు, బీడీలు, సిగిరెట్లు వగైరా వగైరా కొనడానికి నిర్ణయించుకున్నారు.

ఆ రోజు సాయంత్రం జోగయ్య బజారుకు వెళ్లాడు. బజారులో వింతలు విశేషాలు చూశాడు. కడుపు ఆకలికి తట్టుకోలేకపోతోంది. ఇంటివైపు దారితీశాడు. ఇంటి దగ్గర భార్య వంట చేసి పక్కమీదకు వెళ్లింది. పిల్లలు ఆకలి ఆకలి అంటూ ఒకటే గోల చేస్తున్నారు. ''అబ్బా... అబ్బా... ఏమిటి ఈ గోల? బజారుకు వెళ్తే బస్సుల గోల ఇంటి దగ్గర పిల్లల గోల నన్ను విశ్రాంతిగా బతకనీయరు'' అన్నాడు కోపంతో జోగయ్య.

''మావా, నువ్వు ఈ ఒక్క చణంకే పిల్లల బాధ భరించలేకపోతే నేను రోజంతా ఈ పిల్లలతో గడుపుతున్నాను. నేను ఈ పిల్లలతో ఎంత బాధ భరించాలి?'' అంటూ పక్కమీద నుంచి లేచింది ఆదెమ్మ.

''అలా అనకే, నువ్వు నిజంగానే పిల్లలతో బాధ పడుతున్నావే, నేను కాదన్నానా. ఆ భగ

## తలక్రిందులు

లోకంలో సహజంగా
పుచ్చుకునేవాడు ఇచ్చేవాడికి లోకువ !
ఓట్ల సంగతికి వస్తే
ఇచ్చేవాడు పుచ్చుకునేవాడికి లోకువ !

— సౌభాగ్య

ఢిల్లీ ఐ.ఐ.టి. తెలుగు సమితివారు ఏర్పాటు చేసిన ఉగాది కార్యక్రమాలలో శ్రీ కె.వి. బలరాం మూర్తి రచన ''ఇల్లలికిన ఈగ'' నాటకంలో శ్రీమతి గాయత్రి గోపాల్, శ్రీ పి. గోపాల్‌మణి, శ్రీ ఆర్. ఎల్. నరసింహం, శ్రీ ఎస్. గోపాల్, శ్రీ జె. వి. ఎస్. గుప్త.
(నిర్వహణ : శ్రీ ఆర్.ఎల్. నరసింహం, దర్శకత్వం: శ్రీమతి ఇందిరారావు)



ంతుడికి మనమీద దయలేదే. దానికి మనమేమి చెయ్యలేం. కొద్దిగ గెంజన్నం పిల్లలకి నాకు పెట్టు'' అన్నాడు.

'అలాగే' అంటూ అన్నం వుండే మట్టి కుండ వైపు వెళ్ళింది. పిల్లలకు భర్తకు వడ్డించి తను కూడ కొద్దిగా గెంజికూడు తెచ్చుకొంది. అందరూ తినేసారు.

నిద్రాదేవత వేగంగా జోగయ్య ఇంటికి వచ్చేసింది. అందరూ నిద్రపోయారు.

* * *

అగ్నిదేవుడికి చాలా రోజులుగా తిండిలేదు. ఆకలిని ఆపుకోలేకపోతున్నాడు. సరిగ్గా అర్ధరాత్రి 12 గంటలు అవుద్ది. ఆకలి భరించలేక జోగయ్య వుండే వీధిపై పడ్డాడు. పేదోళ్ల గుడిసెలతో ఆకలి తీర్చుకుంటున్నాడు. జోగయ్య వుండే గుడిసె కూడ మింగేశాడు. జోగయ్య చేసేది ఏమిలేక పిల్లలతో, భార్యతో బయటికి వచ్చేసాడు. ఇల్లు బూడిద అయిపోయింది. ఇంటిలో దాచుకున్న వందరూపాయలు బూడిద అయిపోయాయి. మట్టి కుండలు బద్దలయ్యాయి. సిల్వర్ గిన్నెలు కరిగిపోయాయి. బట్టలు, మంచాలు కాలిపోయాయి. బూడిదయిన వంద రూపాయలు జ్ఞాపకం తెచ్చుకొని కంట నీరు పెట్టుకున్నాడు జోగయ్య.

జోగయ్యలా కంటనీరు పెట్టుకొంటున్నారు ఆ వీధివాళ్లు. ఆ వీధి వాళ్లే కాదు మరో రెండు వీధి వాళ్ళు కూడ. అగ్నిదేవుడికి మూడు వీధులతో ఆకలి తీరింది.

ఇంకా తినేయాలనుకున్నాడు కాని అగ్ని మాపకదళం వారు వచ్చి తను తినే తిండిలో నీరు పోశారు. తనకు శత్రువైన నీటి ముఖం చూసి చేసేది ఏమీలేక తన లోకానికి వెళ్లిపోయాడు అగ్నిదేవుడు.

ప్రభుత్వం వారి దృష్టిని పడింది ఈ సంఘటన. తహాశీల్దారు, ఆర్. డి. ఓ. వచ్చారు ఆ స్థలానికి.

''ఎన్ని ఇళ్లు కాలిపోయాయి ? ఎంత ఆస్థి నష్టం వచ్చింది ?'' కనుక్కోని లెక్క వేసుకొని కలక్టరు దగ్గరకు వెళ్లారు

కలక్టరు ఇళ్లు కట్టుకునే నిమిత్తం ఇంటికి రెండేసి వందలు మంజూరు చేశాడు. డబ్బు పంచడం కూడ జరిగింది. జోగయ్యకు వంద పోయినా రెండు వందలు వచ్చాయి.

ఇళ్లు కాలిపోయి రెండు రోజులైపోయింది. ప్రజాప్రతినిధి శాసన సభ్యుడు అయిన ఆ నియోజక వర్గం ఎమ్. ఎల్. ఎ. వచ్చాడు. నిరాశ్రతులైన మనుషులను కలుసుకొన్నాడు.

''మీకు చాల అన్యాయం జరిగిపోయింది. ఇలా జరుగుతుందని నేను కలలో కూడ వూహించ లేదు. అసలే మీరు పేదప్రజలు. అందులో మీరు నా ప్రజలు. నా నియోజక వర్గం ప్రజలు, ఇంత నిస్సహాయులై వుండడం నేను సహించ లేను'' అంటూ మొసలి కన్నీరు కార్చాడు.

ఆ శాసన సభ్యుని కన్నీరుని చూసి నిరాశ్రతులైన మనుషులు ఆశ్చర్యపోయారు.

శాసన సభ్యునితో వచ్చిన కొంతమంది పెద్దలు శాసన సభ్యుని వారిస్తూ ''మీ నియోజక వర్గంలో ఇలాంటి సంఘటన జరగడం మేము చాల విచారిస్తున్నాం. ఈ రోజు నుండి వూర్లో తిరిగి చందాలు పోగుజేసి వీరికి సహాయం చేస్తాం. ఈ విషయం గురించి మీరు బాధ పడకండి'' అన్నారు.

శాసన సభ్యుడు కంటినీరు తుడుచుకొని ''సోదరలారా ! మీకు ఎప్పుడు కూడ అగ్ని భయం లేకుండా పెంకుటిల్లులు కట్టమని ప్రభుత్వానికి చెప్తాను. మీరు విచారించకండి. ఈ సంఘటన పీడకలలా భావించండి.''

శాసనసభ్యుని మాటలు జోగయ్యకు, జోగయ్యలాంటి మనుషులకు ఆనందం కల్గించాయి.

''ఇక సూర్యచంద్రుళ్లు మా యింటికి రాలేరు. మావి ఇహ పెంకుటిళ్లు. ఈ సమాజంలో విలువుండే స్థానం నాకు వస్తుంది. నేను విలువుండే మనిషిని'' అని మనసులో వూహించుకుంటున్నాడు జోగయ్య.

''లోకమంతా డబ్బు మయమైపోయింది అని మీకు తెలుసు. మీకు ప్రభుత్వంవారు ఇల్లు కట్టుకోమని రెండేసి వందలు ఇచ్చారు. ఆ డబ్బుతో మీరు ఏ పూరిపాకలు కట్టకుండా నాకు అందజేస్తే నేను మీకు నెల రోజులలో పెంకుటిల్లులు కట్టించే ఏర్పాటు చేస్తాను.''

''నేను హైద్రాబాద్ రేపు వెళ్లి అక్కడ మన పరిస్థితి చెప్పి వాళ్లని వొప్పించి డబ్బు వెదజల్లి మీ పని సాగిస్తాను'' అని చెప్పాడు శాసనసభ్యుడు.

''రెండేసి వందలు పోయినా రెండు వేలు విలువ చేసే ఇల్లు దక్కుతాయి'' అని సంతృప్తి చెందారు నిరాశ్రయులైన మనుషులు. ప్రభుత్వం ఇచ్చే డబ్బును శాసనసభ్యునికి ఇచ్చేశారు. రాబోయే పెంకుటిళ్ల గురించి ఆలోచనలో పడ్డారు.

* * *

శ్మశానంలా తయారైన స్థలాన్ని శుభ్రం చేసుకుంటున్నారు. జోగయ్య ఆకలికి తట్టుకోలేక పోతున్నాడు. పిల్లల ఏడుపులు చూస్తే తనకు జాలివేస్తుంది. ముష్టికి బయలుదేరాడు.


''బాబు ! ఇల్లు కాలిపోయింది పిల్లలు ఆకలితో ఏడుస్తున్నారు. ఏదైనా వుంటే కొద్దిగ సహాయం చెయ్యండి'' అని ప్రాధేయ పడ్డాడు జోగయ్య.

''లేదు లేదు ఇదో వేషం. ఇల్లు కాలి పోయిందంటే సహాయం చేస్తాననుకుంటున్నావా? ఇప్పటికే వూరి పెద్దలు వచ్చి మా రక్తాలు పీల్చేటట్టు మా దగ్గర డబ్బు వసూలు చేశారు ఈ అగ్నిబాధితులకని. ఇంకా నీకుకూడ సహాయం చెయ్యాలా ?'' అని కసిరాడు ఒక వ్యక్తి.

ఆ వ్యక్తి మాటలకు తలవంచుకొని ఇంకో ఇంటివైపు దారితీశాడు. అక్కడకూడ ఇవే మాటలు ! ఎక్కడ ఏమి దొరకక పోవడంతో మెయిన్‌రోడ్డువైపు దారితీశాడు. ఎక్కడ నుండో ఏవో మాటలు అరుపుల్లా మైక్ద్వారా వినిపిస్తున్నాయి:

శబ్దాన్ని గ్రహించి, అటువైపు వెళ్లాడు. మైక్‌నుండి వచ్చేమాటలు శ్రద్ధగా ఆలకించడం మొదలుపెట్టాడు జోగయ్య.

''ప్రజలారా ! మొన్నరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో సుమారు మూడు వందల ఇళ్లు కాలిపోయాయి. ఆ ఇళ్ల గలవారు చాల పేదవాళ్లు. వాళ్లు నిరాశ్రయులై వీధిన పడ్డారు. వస్త్రాలతో వుంటున్నారు. వాళ్లు కూడ మనలాంటి మనుషులే వారిని ఈ పరిస్థితిలో ఆదుకోవడం మనకర్తవ్యం. అందు గురించి మీ దగ్గరకు వస్తున్న వ్యక్తులకు మీరు



# తెలుసుకోండి

సేల్సుటాక్సు: ఆంధ్రమరియు సెంట్రలు సేల్సుటాక్సు చట్టాలు, రూల్సు, దేనికెంత పన్ను, పినాల్టీలు, అప్పీళ్ళు, ఎక్కౌంట్సు విధానాలు, తనిఖీలు, సేల్సుటాక్సు అన్ని విషయాలు, వెల రు. 25.

ఇన్‌కంటాక్సు: రాబడి పన్నుల వివరాలు, రాయితీలు, జాగ్రత్తలు, గిఫ్టు, వెల్తు, కేపిటల్ గెయిన్ టాక్సులు, ఎస్టేట్ డ్యూటీ, నేరాలు, పినాల్టీలు, అప్పీళ్ళు అన్ని విషయాలు వెల రు. 25.

వ్యవహారదర్శిని: మీ నిత్య వ్యవహారాలకు, అనేక చట్టాల వివరాలు, వివిధ పత్రాలు, పిటీషన్లు, ఫిర్యాదులు వ్రాసే విధానాలు వాటి అనేక నమూనాలున్నాయి. వెల రు. 12. నేటివరకు వచ్చిన అన్ని మార్పులతో అడ్వకేటు మూర్తిగారు అందరికి తెలిసేలా తెలుగులో వ్రాశారు. పోస్టు ఖర్చు రు. 7 అదనం. ఏ రెంటికైనా పోస్టేజి ఉచితం. దేశసేవ ప్రచురణలు, 2 ఇందిరానగరు, వెంగళరావునగర్ టాంకు సమీపాన, హైదరాబాదు-500890 కు వ్రాస్తే మీకు వి.పి.పి. ద్వారా వస్తాయి.



## ఇంకా పొడుగు ఎదగండి



2" – 8"

నూతన శాస్త్ర పద్ధతులలో వ్యాయామములతో ఎక్కువ పొడుగుకండి. ఆరోగ్యవంతులు అవండి. స్త్రీ పురుషులకు ఎల్లరకు అనువైనది. దీని వంటి కోర్సు, లేక పుస్తకం మరొకటి ఎంతమాత్రం లేదు. వివరములకు హిందీలోగాని తెలుగులోగాని ఉచితం.

**NEW C.T. HOSPITAL**

**806, Dr. Mukerjee Nagar, Delhi-9.**





నూతన యవ్వనం పొందండి! సంతానవంతులు కండి. చర్మవ్యాధుల నుండి విముక్తులు కండి. హస్త ప్రయోగమువలన కలుగు నరముల బలహీనత, శీఘ్ర స్కలనము, అంగము చిన్నదగుట, అవసరకాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స! పోస్టుద్వారా చికిత్స కలదు.

"క్యాంపులు" :– ప్రతి ఆదివారం 'భీమవరం' షణ్ముఖ లాడ్జిలో ఉదయం 8 గం. నుండి సాయంత్రం 6–30 గం. వరకు. ప్రతినెల 1 మరియు 16 తేదీలలో 'రాజమండ్రి' హోటల్ అప్సరలో మధ్యాహ్నం 12 గం. నుండి రాత్రి 9 గం. వరకు.

**డా॥ డి. మార్కండేయులు, ఆయుర్వేద భిషక్,**

సెక్స్ & స్కిన్ స్పెషలిస్ట్, పార్కురోడ్, *గుడివాడ*-521 301 ★ ఫోన్స్ : 522 & 540.









ఎ.జిస్

## రింగ్ సోలిన్

తామర, చిడుము మరియు ఎగ్జిమా మున్నగు చర్మవ్యాధులకు శ్రేష్ఠమైనది

**SAGSONS CHEMICAL CO.,**

MADRAS-81


# దగాకోరు పెద్దలు

సహాయం చేయదల్చిన వస్తువులను, డబ్బును ఇయ్యండి. మీ దగ్గరకు వస్తున్న వ్యక్తులు ఈ వూరి పెద్దలు మరియు పార్టీ కార్యకర్తలు."

జోగయ్య హృదయం ఆనందంతో నిండిపోయింది. "మనిషిలో ఇంత న్యాయమైన గుణం వుందా? మనిషికి బాధ్యత కర్తవ్యం పదాలు గుర్తున్నాయా? సాటి మనిషి కష్టసుఖాలను పంచుకుంటున్నాడు ఇది ద్వాపరి యుగమా? స్వాతంత్ర్యం పదానికి అర్థం తెచ్చే రోజా ఇది. బాపూజీ కలలు ఫలించే రోజు. ఇది సామాన్య మానవుడికి స్వాతంత్ర్యం వచ్చే రోజా?" ప్రశ్నలు మీద ప్రశ్నలు వేసుకుంటున్నాడు.

ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పాలని అనుకొన్నది మనసు, కాని హృదయంలో వుండే ఆనందం సమాధానాలు వినబడకుండా గోల చేస్తుంది. అగ్నిబాధితులకు చందాలు వసూలు చేస్తున్న వ్యక్తులందరూ దేవుళ్లలా కన్పిస్తున్నారు జోగయ్యకి. వాళ్లని మరో వెయ్యేళ్ళు బ్రతకమని దీవించాడు. లేనిశక్తిని కూడదీసుకొని ఇంటివైపు దారితీశాడు.

"ఆదెమ్మ! ఇల్లు కాలిపోవడం మన అదృష్టం. గుడిసెపోయి పెంకుటిల్లు, తిండికి గింజలు వంటికి బట్ట ఇంకా ... ఇంకా ..." ఏవేవో చెప్పబోయాడు జోగయ్య.

"తిండికి గింజలు వంటికి బట్ట ఏమిటి మావ?" అర్థంకాక ప్రశ్నించింది ఆదెమ్మ.

"అదేనే మానూరిలో పెద్దలు మన లాంటోల్లు వస్తులుతో వుంటున్నారని వూరిలో బియ్యం, బట్టలు, డబ్బు దండుతున్నారు. అవి మనకి త్వరలో ఇస్తారు" నవ్వుతూ అన్నాడు.

"అబ్బా! దేవుడికి మన మీద ఇప్పటికి దయ కలిగింది" అంటూ రెండు చేతులెత్తి సూర్యుడు వుండే వైపు తిరిగి నమస్కరించింది.

* * *

రోజులుగడిచాయి. వారాలు గడుస్తున్నాయి. నెలల గడుస్తున్నాయి. వూర్లో చందాలెత్తిన బియ్యం, డబ్బులు, బట్టలు పంచలేదు. ఆ పెద్దమనుషులు కూడ కన్పించలేదు. "అగ్ని భాదితులకు సహాయం" అని తమ పేరు పెట్టి బియ్యాన్ని, డబ్బుని, బట్టల్ని దోచుకున్నారని తెలుసుకొన్నాడు జోగయ్య.

శాసనసభ్యుడు కూడ తమ దగ్గిర డబ్బును దోచుకున్నాడని ఊహించాడు. తను ఎవరినైతే వెయ్యేళ్ళు జీవించమని దీవించాడో వాళ్లని వెయ్యి సెకండులు కూడ బ్రతకనియ్యోద్దని దేవుణ్ణి కోరుకొన్నాడు.

పేదోళ్ళి పీక్కుతినడానికే ఈవూరి పెద్దలు. వీళ్లు దగాకోరు పెద్దలు! దగాకోరు పెద్దలు!! దగాకోరు పెద్దలు!!! ★